# కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

- ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రచారం

వివరాలు 4లో..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 29, జనవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10



# అమ్మవార్ల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ లో ప్రారంభమైన సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు

- సమ్మక్క-సారక్క ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



## శ్రీనివాస్ నగర్ హై టెన్షన్

# రోడ్డుపై మురికి నీటి దుర్గంధం..

కాప్రా, జనవరి 28 (ప్రజాజ్యోతి) కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ హై టెన్షన్ రోడ్డుపై మురికి నీరు, మంజీరా నీళ్లు కలిసిపోవడంతో రోడ్డు మొత్తం అస్తవ్యస్తంగా మారింది. రోడ్డు అంతటా గుంతల్లో డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు రోజూ నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగు నీటితో నిండిపోవడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఈ రోడ్డుపై డివైడర్ లేకపోవడం ప్రధాన సమస్య. వాహనాలు అడ్డదిడ్డంగా తిరుగుతూ తరచూ చిన్నా-పెద్ద ప్రమాదాలు జరుగుతున్న, ముఖ్యంగా ప్రతి బుధవారం మార్కెట్ రోజు కూరగాయలు వ్యాపారులు రోడ్డుపైనే దుకాణాలు ఏర్పాటు చేసి, తమ వాహనాలను యథేచ్ఛగా పార్క్ చేసి వెళ్లిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభిస్తోంది. ఈ సమయంలో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుంది. ఇష్ట రాజ్యాంగ పార్కింగ్ వల్ల స్కూల్ కు వెళ్లే పిల్లలు, పాదచారులు, బస్సులు, ఆటోలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో టైర్లు పడటంతో పక్కన నడిచే వారిపై మురికి నీళ

వివరాలు5లో..



# రోడ్డు భద్రతపై పాటించే క్రమశిక్షణ రక్షణ అవుతుంది

-ద్విచక్ర వాహనంపై హెల్మెట్, కారులో సీట్ బెల్ట్ తప్పనిసరి

-మైనర్ పిల్లలకు తల్లిదండ్రులకు వాహనం నడిపేందుకు ఇవ్వద్దు

-ట్రాఫిక్ సిఐ కడారు వెంకట్ రెడ్డి

2లో..




## క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు చీఫ్ మినిస్టర్ కప్ 2025 క్రీడలు

3లో..



## ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్

- 24 వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

-కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి తోటకూర అజేయ్ యాదవ్

వివరాలు5లో..



# రోడ్డు భద్రతపై పాటించే క్రమశిక్షణ రక్షణ అవుతుంది

## -ద్విచక్ర వాహనంపై హెల్మెట్, కారులో సీట్ బెల్ట్ తప్పనిసరి
## -మైనర్ పిల్లలకు తల్లిదండ్రులకు వాహనం నడిపేందుకు ఇవ్వొద్దు
## -ట్రాఫిక్ సిఐ కడారు వెంకట్ రెడ్డి



**మేడ్చల్, జనవరి 28 (ప్రజాజ్యోతి):** రోడ్డుపై పాటించే క్రమశిక్షణ, రక్షణ అవుతుందని మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి కడారు వెంకటరెడ్డి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా బుధవారం జిహెచ్ఎంసి మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో మెప్మా, ఆర్పి సభ్యులకు "అరైవ్ – అలైవ్" 2026 పేరిట ట్రాఫిక్ నియమ నిబంధనలు, రోడ్డుపై పాటించాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భద్రత విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలు తూచా తప్పకుండా ఇంట్లో పిల్లలకు ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ ఉండాలని తెలిపారు. మైనర్ పిల్లలకు వాహనాన్ని డ్రైవింగ్ చేసేందుకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంట్లోని పిల్లలు, తల్లి, తండ్రి ఇలా ఏ ఒక్కరు ప్రమాదానికి గురైనా కుటుంబం మొత్తం ఆర్థిక సంక్షోభంతోపాటు, తీవ్ర నష్టంతో బాధపడాల్సి వస్తుందని చెప్పుకొచ్చారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తే హెల్మెట్, కారులో ప్రయాణం చేసేటప్పుడు సీడ్ బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించడం ద్వారా ప్రమాదల బారి నుండి బయటపడవచ్చని అన్నారు. కుటుంబంలో తల్లిదండ్రులు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే పిల్లలు కూడా అదే తరహాలో వ్యవహరిస్తారని, కావున తల్లిదండ్రులు ట్రాఫిక్ నియమాలు రోడ్డు భద్రతపై జాగ్రత్తలు తీసుకుంటే పిల్లలు కూడా చూసి నేర్చుకుంటారని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సి.ఐ మధుసూదన్, ఎస్.ఐ పరశురాం తోపాటు పలువురు కానిస్టేబుల్లు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సంఘాలు కృషి చేయాలి

## - మండల విద్యాధికారి పురన్ దాస్
## - టియుటిఎఫ్ మండల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**చేవెళ్ల (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలు కృషి చేయాలని మండల విద్యాధికారి పురన్ దాస్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) మండల శాఖ రూపొందించిన క్యాలెండర్ ను మండల విద్యాధికారి ఎల్. పురన్ దాస్ ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ఎం. శివానందం, ప్రధాన కార్యదర్శి బి. అనంతయ్య లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాఠశాలల బలోపేతం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి సంఘాలు కృషి చేయాలని అన్నారు. టియుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. మునీర్ పాషా మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు సంబంధించిన డీఏలు, జీపీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సరెండర్ బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన డి ఏ ను సిపిఎస్ ఉద్యోగులకు వాయిదాలుగా కాకుండా ఒకేసారి ఖాతాలో జమ చేయాలన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ విధులకు ఉపా ధ్యాయులను ఎక్కువ దూరం కాకుండా తమకు సమీపంగా ఉన్న మండలాలలో వేయాలని డ్యూటీ దూరం వేసి ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మెహ్రూన్నీసా బేగం, టి యు టి ఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ స్టేడియంలో ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ ఖో-ఖో ఛాంపియన్‌షిప్ --2026 ప్రారంభం

**ఎల్బీనగర్, ప్రజా జ్యోతి ప్రతినిధి** సరూర్‌నగర్ స్టేడియంలోని ఖో–ఖో ఆల్ ఇండియా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్--2026లో భాగంగా ఖో–ఖో పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి. అండర్–14, అండర్–17 వయస్సు కేటగిరీలలో బాలబా లికల మధ్య ఖో–ఖో పోటీలను నిర్వహించారు. ఉత్సాహభరితంగా సాగిన మ్యాచ్?లు క్రీడాభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, జీహెచ్ ఎంసీ రిటైర్డ్ స్పోర్ట్స్ డైరెక్టర్ ఎస్.ఆర్. ప్రేమ్ రాజ్, మాజీ అంతర్జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారుడు పి. వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్బీనగర్ బీజేపీ నాయకులు మన్నాల ప్రవీణ్, కుంచెట్టి ఖేల్ క్షేత్ర్ సంస్థ చైర్మన్ కుంచెట్టి మహేశ్వర్, ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. వెంకటేష్ హాజరయ్యారు. వారు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ క్రీడల ప్రాముఖ్యతపై మాట్లాడారు. పోటీల ఫలితాల్లో అండర్–14 విభాగంలో అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్ విజేతగా నిలిచింది. అండర్–17 విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ ఎల్బీనగర్ జట్టు విజయం సాధించింది.



అండర్–14, అండర్–17 విభాగాల్లో గుడ్ లైఫ్ స్కూల్ జట్లు రన్నర్స్‌గా నిలిచాయి. ఈ పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసిన కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు..

**కుత్బుల్లాపూర్ జనవరి 28 (ప్రజా జ్యోతి)** షాపూర్ లోని నివాసంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ నూతనంగా ఏర్పాటైన కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (గాజులరామారం) వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు, అనంతరం వారి కాలనీలో ఉన్న సమస్యలను కొన్నింటిని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, దీనిపై వారు సానుకూలంగా స్పందించారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బుచ్చి రెడ్డి , కాకతీయ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణారెడ్డి ఉపాధ్యక్షుడు యాకూబ్ అలి, వీరేందర్, వేణుగోపాలరావు, రవికుమార్, వెంకటేష్, మరియు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు..



# కొంపల్లి మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన నర్సారెడ్డి భూపతి రెడ్డి, ప్రగాఢ సానుభూతి



**కుత్బుల్లాపూర్ జనవరి 28(ప్రజా జ్యోతి)** కొంపల్లి నివాసితులు కీర్తిశేషులు మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి బాల్ రెడ్డి, రాజిరెడ్డి మరియు ఆది మోహన్ రెడ్డి తల్లి కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులైనను కారణంగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి వీరితోపాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి , అంజి, సందీప్ పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో ప్రభుత్వ భూములను కాపాడండి

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ జనవరి 28 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం రెవెన్యూ డివిజన్లోని జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సంబంధించి భూములలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని వెంటనే అడ్డుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని నేడు కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో ఆర్ ఐ కరీముల్లా సిపిఐ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కుత్బుల్లాపూర్ మండలంలో హైడ్రాధికారులు వచ్చి హెచ్చరించినప్పటికీ అనేక ప్రాంతాలలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని అధికారులు కబ్జాలు చేస్తున్న వారి పేర్లు తెలిసినప్పటికీ వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం వల్లే మళ్లీ మళ్లీ కబ్జాలు చేసుకుంటూ ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని సిపిఐ గా ఇచ్చిన ప్రభుత్వ భూములను కాపాడాలని లేనిపక్షంలో వచ్చే వారం ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార ్యదర్శి ఉమామహేష్ సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మండల కోశాధికారి సదానంద్ సిపిఐ నాయకులు ఇమామ్, వంశీ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మండల స్థాయి సీఎం కప్ క్రీడలు విజయవంతం చేయాలి

## - ఎంపీడీవో రాధారాణి
## - నేటి నుంచి ఈ నెల 31 వరకు మండల స్థాయి క్రీడలు



**యాచారం, జనవరి 28 (ప్రజాజ్యోతి):** క్రీడాకారుల క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించే ందుకు మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు వేదిక కానున్నాయి. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల నేపథ్యంలో ఎంపీడీవో రాధారాణి పిఈటి, పీడీలతో సమావేశం నిర్వహించారు. వివిధ క్రీడల నిర్వహణతోపాటు పలు అంశాలపై చర్చించారు. నేటి నుంచి యాచారం జడ్పీ హైస్కూల్లో అండర్ 18 విభ గంలో ఈ క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయని చెప్పారు. క్రీడల కోసం ఇప్పటికే దాద ాపు 150 మంది ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు చెప్పారు. రిజిస్ట్రేషన్ లేకపోయినా మండల కార్యాలయానికి చేరుకుంటే జట్లుగా చేసి ఆడించనున్నట్లు చెప్పారు. నేటి నుంచి ఈనెల 31 వరకు వాలీబాల్ ఫుట్బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, ఖోఖో ఇతర క్రీడల్ని నిర్వహిం చనున్నట్లు చెప్పారు. ఔత్సాహిక క్రీడాకారులకు మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ఓ మం చి అవకాశం అన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులంతా క్రీడల్లో పాల్గొని క్రీడలను విజ యవంతం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎంఈఓ పాండురంగారెడ్డి, పిఈటి, పిడి లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మీట్ ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం డివిజన్ లోని ఎఫ్ సి ఐ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ మీట్ స్టోర్ను వనస్థలిపురం డివిజన్ కార్పొరేట్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఘనంగా ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాషం అశోక్ గౌడ్ మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షులు నర్సి రెడ్డి క్రిస్టినా కాలనీ అధ్యక్షులు హరిందర్ రెడ్డి ,కుంచారపు భూపతి రెడ్డి హస్తిన పూర్ ఈస్ట్ అధ్యక్షుడు ,గుంటి జంగయ్య కాలనీ నివాసి ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవన భూమి పూజ

-నాన్ ధార్కన్ పెట్ సర్పంచ్ పొన్న చైతన్య కృష్ణారెడ్డి..



**షాబాద్: జనవరి 28 (ప్రజాజ్యోతి )** మహిళలు అభివృద్ధి పథంలో నడవడానికి మహిళా సంఘాలు ఎంతో దోహదపడుతాయని నాందార్కన్ పేట్ సర్పంచ్ పొన్న చైతన్య కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాందార్కన్ పెట్ దామర్లపల్లి లో మహిళా సంఘాల భవన నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... మహిళ సంఘాల ద్వారా అనేకమంది మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. సంఘాల ద్వారా డబ్బులు పొదుపు చేసుకుని అభివృద్ధి పదంలో ముందుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ లో ప్రారంభమైన సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు

సమ్మక్క-సారక్క ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జనవరి 28 (ప్రజా జ్యోతి)** అమ్మవార్ల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రామచంద్ర నగర్ నియోజకవర్గం పరిధిలోని మానసా హిల్స్ వద్ద సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరై అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేలను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలవర్చుకోవాలని ప్రజలకు అమ్మవార్ల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మేడారం జాతర తరహాలో రాజేంద్రనగర్ లో కూడా వనదేవతలను కొలుస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని అన్నారు. ఇక్కడ స్థానిక గిరిజన సాంప్రదాయాల ప్రకారం పూజలు జరుగుతాయని అన్నారు. మేడారానికి వెళ్లలేని నగరవాసులు రాజేంద్రనగర్ ప్రాంతంలో జరిగే ఈ జాతరలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఇలాంటి జాతర తన ప్రాంతాల్లో జరగడం సంతోషకర విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, నాయకులు సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, మహేష్, సాగర్ గౌడ్, ఆలయ కమిటీ నాయకులు, స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ రథచక్రాలను భూమార్గం పట్టించిన శ్రీ శ్రీ..

- స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ మహాప్రస్థానంపై స్టడీ సర్కిల్



**కాప్రా, జనవరి 28 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో బుధవారం కమల నగర్ సిఐటియు ఆఫీసులో మహాకవి శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానం కావ్యంపై స్టడీ సర్కిల్ నిర్వహించడం జరిగింది. స్టడీ సర్కిల్ కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు సమన్వయకర్తగా వ్యవహరించారు. ముందుగా ప్రముఖ జర్నలిస్టు గుమ్మడి హరిప్రసాద్ శ్రీశ్రీ మహాప్రస్థానం కావ్యంపై వివరణ ఇచ్చారు. 1935 నుండి 1940 వరకు రచించిన కొన్ని ముఖ్యమైన కవితలను మహాప్రస్థానంగా 1950లో ప్రచురించడం జరిగిందన్నారు. శ్రీశ్రీ సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినప్పటికీ ప్రారంభంలో చందోబద్ధమైన రచనలు చాలా చేశారు. కానీ వాస్తవ జీవితానికి ఈ రచనలకు సంబంధం లేకుండా ఉండటానికి గమనించారు. ఫలితంగా మిత్రులు కొంపల్లి జనార్ధన్ లాంటి వారి సహచర్యంతో తన రచన వ్యాసంగాలను ఆకాశంలో హడావుడిగా వెళ్ళిపోయే జగన్నాథ రథచక్రాలను భూమార్గం పట్టించారని వివరించారు. చందోబద్ధమైన బావ శృంకలాలను తునా తునకలు చేస్తూ గొప్ప రచనలు మానవ జీవితానికి అనుగుణమైన నూతన సమాజం కొరకు రచించారు అని తెలిపారు. అంతేకాకుండా మిత్రుడు జనార్ధన్ కు అంకితం ఇవ్వడం అదే ప్రారంభ కవితగా ఉండటం ఎంతో గొప్ప ఆదర్శమని అన్నారు. ఈ పుస్తకాన్నికంతటికి మెరుగులు దిద్ది నగిషీ చెక్కిన గొప్ప రచయిత చెలం యోగ్యతాపత్రం రచించడం ఎంతో వన్నెతెచ్చిందని పేర్కొన్నారు. శ్రీ శ్రీ కవితలను తూచే రాళ్లు నా దగ్గర లేవంటూనే స్ఫూర్తివంతమైన ముందు మాటను రాశారు అని చెప్పారు. శ్రీశ్రీ రచించిన కవితలను చదివి వినిపించి, దానిలోని అర్థాల్ని వివరించారు. సామాజిక ఉద్యమ నాయకులు జయరాజు మాట్లాడుతూ శ్రీ శ్రీ కవిత్వం అందులో మహాప్రస్థానం భావితరాలకు ఎంతో ఉపయోగమని చెప్పారు. ఈ శతాబ్దపు కావ్యాలలో మహాప్రస్థానం ముందు పీఠిన ఉంటుందని అన్నారు. వారు కూడా కొన్ని రచనలు చదివి దానిని విడమర్చి చెప్పారు. సమన్వయకర్త గొడుగు యాదగిరి రావు మాట్లాడుతూ మహాకవి శ్రీశ్రీ మహాప్రస్థానం సోషలిజం మార్గానికి బాటలు వేసే గొప్ప ప్రయాణమని దాన్ని వివరణాత్మకంగా తెలుగు ప్రజానీకానికి అద్భుతంగా అందించారని చెప్పారు. దేశ చరిత్రలు, భిక్ష వర్షసి, బాటసారి, గర్జించు రష్యా, రథచక్రాలు లాంటి కవితలు అనేకం చదివి అందరిని ఆలోచింపజేశారు. మిగిలిన సభ్యులు సైతం మహాప్రస్థానంలోని వివిధ రచనలు ఆకలింపు చేసుకుని అద్భుతంగా శ్లాఘించారు. తరువాత సభ్యులందరూ కలిసి శ్రీశ్రీకి జేజేలు పలికారు. చివరకు గొడుగు యాదగిరిరావు సమన్వయం చేసి ముగించారు. ఈ కార్యక్రమంలో ఉదయ భాస్కర్, శంకర్ రెడ్డి, పి మల్లేశం, ఏ కే దుర్గాచారులు, జయరాజ్, హరి ప్రసాద్, సాంసన్, గౌసియా శ్రీనివాసరావు, ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# భవాని నగర్ లో బస్తీ బాట కార్యక్రమం..

- మల్లాపూర్ డివిజన్ భవానీ నగర్ కాలనీ..

- నెమలి అనిల్ ఆధ్వర్యంలో..



**మల్లాపూర్, జనవరి 28 (ప్రజాజ్యోతి)** నాచారం, మల్లాపూర్ లోని భవానీ నగర్ కాలనీలో చేపట్టిన బస్తీ బాట కార్యక్రమంలో గుర్తించిన డ్రైనేజ్, తాగునీటి సమస్యలపై పరిష్కారం దిశగా ఆయన చొరవ తీసుకున్నారు. ఈ నేపథ్యంలో నెమలి అనిల్ వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, ఏఈ శ్రీ సిరాజుద్దీన్ ని కలసి, స్థానికులు తెలియజేసిన సమస్యలతో పాటు గతంలో సమర్పించిన వినతిపత్రాలకు సంబంధించిన పెండింగ్ పనులపై విస్తృతంగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన పరిష్కారం చూపేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు నెమలి అనిల్ కి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ శ్రీ వి. శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీ కె. రాజేష్, అన్వర్, కృష్ణ పాల్గొని నెమలి అనిల్ ప్రయత్నాలకు మద్దతు తెలిపారు. ప్రజల మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నెమలి అనిల్ గారు నిరంతరం పోరాడుతున్నారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు చీఫ్ మినిస్టర్ కప్ 2025 క్రీడలు

- క్రీడల్లోను విద్యార్థులు రాణించాలి

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- బండ్లగూడ జాగీర్ లోని సరస్వతి విద్యా పీఠం లో ఘనంగా చీఫ్ మినిస్టర్ కప్ - 2025 క్రీడలు ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్







**రాజేంద్రనగర్, జనవరి 28 (ప్రజా జ్యోతి)** క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు చీఫ్ మినిస్టర్ కప్ 2025 క్రీడలు నిర్వహిస్తున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. క్రీడా స్ఫూర్తితో ముందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ, రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ – 2025లో భాగంగా రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగీర్ లోని సరస్వతి విద్యా పీఠం లో క్రీడాపోటీలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. 'గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి విజేతల వరకు అనే నినాదంతో జరుగుతున్న క్రీడాలలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడను ప్రోత్సహించే విధంగా విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని ఉద్దేశంతోనే చీఫ్ మినిస్టర్ కప్ 2025 క్రీడలను ప్రారంభించడం జరిగిందన్నారు. యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

## -ఎల్లంపేట్ లో ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రచారం





**మేడ్చల్ జనవరి 28 (ప్రజాజ్యోతి):** ధనిక తెలంగాణను దరిద్ర రాష్ట్రంగా మార్చిన ఘనత కాంగ్రెస్?కే దక్కుతుంది" అంటూ మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని ఎల్లంపేట, లింగాపూర్ వార్డులో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీలత రమేష్, 11వ వార్డు అభ్యర్థి అఖిల సాయి కుమార్, 24వ వార్డు అభ్యర్థి నవనీత రమేష్, లింగాపూర్ పరిధిలోని 15వ వార్డు అభ్యర్థి కోర్వతి సత్తయ్యలకు అభ్యర్థులను ప్రకటించారు . ఈ సందర్భంగా మల్లారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా తెలంగాణ ప్రజల సమస్యలను పట్టించుకునే నాయకుడు కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని కేసీఆర్ పరిష్కరించి ప్రజలకు మంచి పాలన అందించార నీ కొనియాడారు. మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో 68 కౌన్సిలర్ స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని, మూడు ఛైర్మన్ పీఠాలను గెలుచుకుంటామని మల్లారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మాయ మాటలకు ప్రజలు మోసపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకొని ప్రజలు బీఆర్ఎస్‌కే ఓటు వేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు ప్రకటించారు. ఈ సందర్భంగా లింగాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నేతలు బత్తుల కృష్ణ, ఓరుగంటి నాగులు, కొమ్ము విష్ణు బీఆర్ఎస్ పార్టీలో చేరి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జి లక్ష్మారెడ్డి, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు చామకూర మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, రాజమల్లారెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేడియల్ రింగురోడ్ తో రైతులకు తీవ్ర నష్టం

**-రైతులకు సమాచారం ఇవ్వకుండా రోడ్డు సర్వే ఎలా చేస్తారు**

**- మల్కారం పిఏసిఎస్ మాజీ చైర్మెన్, బిఆర్ఎస్ నాయకుడు బుర్కుంట సతీష్**

**- నర్కుడలో రేడియో రింగ్ రోడ్ సర్వే ను అడ్డుకున్న రైతులు,బిఆర్ఎస్ నాయకులు**



**రాజేంద్రనగర్, జనవరి 28 (ప్రజా జ్యోతి)** రేడియల్ రింగు రోడ్డుతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని మల్కారం పిఏసిఎస్ మాజీ చైర్మెన్, బిఆర్ఎస్ నాయకులు బుర్కుంట సతీష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కొత్వాల్ గూడ ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొడంగల్ వం-కు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేడియల్ రింగురోడ్డు సర్వే పనుల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పరిధిలో రెవెన్యూ, హెచ్ఎండి అధికారుల సర్వే చేయడానికి రావడంతో అక్కడ రైతులు తమకు ఎలాంటి సమాచారం లేకుండా ఎలా సర్వే చేస్తారని రెవెన్యూ, హెచ్ఎండి అధికారులను అడ్డుకున్నారు. రైతులకు బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా మద్దతు ప్రకటించి రైతుల పక్షాన ఉండి పోరాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, రాష్ట్రంలో ఏ ఒక రైతు పేద ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు ఇప్పటి వరకే శంషాబాద్ నుండి ఉన్న రోడ్డును విస్తీర్ణం చేస్తే సరిపోయేదని కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత ప్రయోజనాల కొరకు నూతనంగా రేడియల్ రింగురోడ్ ని వేసుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ రేడియో రింగ్ రోడ్ వల్ల ఎంతో మంది రైతులు, ఎంతోమంది పేద ప్రజలు ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి ప్లాట్లు కొనుగోలు చేశారని, ఇప్పుడు వారంతా స్థలాలను కోల్పోయే రోడ్డును పడుతున్నారన్నారు. ప్రభుత్వం మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తూ సర్వేను కొనసాగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటివరకు రైతులకు ఎంత నష్టపరిహారం ఇస్తామని, కూడా చెప్పకుండా రైతులకు సమాచారం ఇవ్వకుండా సర్వే ఎలా చేస్తారని వారు ప్రశ్నించారు. ఇలాగే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్లాట్లు కొనుగోలుదారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**-దాడులకు కారణమైన వ్యక్తులను వెంబడే అరెస్ట్ చేయాలి**

**- బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సేవేళ్ళ మహేందర్**

**- శంషాబాద్ లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్జీఐఏ సిఐ సంజీవకు పిర్యాదు**



**రాజేంద్రనగర్, జనవరి 28 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ లో హిందువులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సేవేళ్ళ మహేందర్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ సిధాప్ప రోడ్ రైల్వే కామన్ వద్ద గోవులను రక్షించిన హిందువులపై ముక్కుమూడీగా కొందరు ముస్లిమ్స్ చేసిన దాడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం ఆర్జీఐఏ సిఐ సంజీవకు పోలీసులకు పిర్యాదు చేసిన బిజెపి, ఏబీవీపీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఒకే స్థలములో హిందువులపై జరుగుతున్న దాడులకు ముస్లింలే కారణం అవుతున్న విధానాన్ని పోలీస్ లు వివరించడం జరిగిందన్నారు. ఇలాంటి దాడులు తరచుగా జరుగుతున్న సందర్భంగా వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం దాడిలో పాల్గొన్నటువంటి వ్యక్తుల పైన విచారణ జరిపి వారిని తక్షణమే రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేయడం జరిగిందని, ఈ కేసులో సంబంధం ఉన్న మరికొందని కూడా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. అనిమల్స్ ఆక్ట్ ప్రకారం గోవులను రక్షించే క్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారు శ్రద్ధదా వహించి గోవులను అక్రమా తరలింపును అరికట్టాలన్నారు. శంషాబాద్ బస్టాండ్ చౌరస్తాలో అర్ధరాత్రి ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నటువంటి అనుమానిత వ్యక్తులను తరచూ తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్, భాస్కర్ రెడ్డి, వంశీ, గోవర్ధన్, రాహుల్, వేమారెడ్డి, జనార్ధన్, రాజి రెడ్డి, జనార్దన్ రెడ్డి, జగదీష్ గౌడ్, వినేయ్, వరుణ్, తరుణ్, చరణ్, అఖిల్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**-మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలార్దేవుపల్లి డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, జనవరి 28 (ప్రజా జ్యోతి)** నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని ప్రేమావతి పేటలో నూతనంగా జరుగుతున్న కమిటీ హాల్, మహిళా బిల్డింగ్ పనులతో పాటు,మైలార్దేవుపల్లి విలేజ్ లో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజ్ పైప్లైన్ వ్యవస్థ పనులను డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులు, పార్టీ నాయకులు, బస్తీ వాసులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరితగతిన పనులను అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత ప్రమాణాలు లోపాలు లేకుండా సకాలంలో నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావా లని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో నాణ్యత కొరవడితే సహించేది లేదన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ పాండు యాదవ్, పవన్, యాదవ్, దేవులపల్లి దాసు, శ్రీకాంత్ రెడ్డి, మదర్, కరణ్, శంకర్ రెడ్డి, బాబు, రవీందర్ రెడ్డి ,పిల్లి శివ, గజ్జల సురేష్, రాజేష్ గౌడ్, రిషికాంత్ రెడ్డి, సంతు, రాజు గౌడ్, జిహెచ్ఎంసి అధికారులు లోక్నాథ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# దిల్ సుఖ్ నగర్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేత



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 28 (ప్రజాజ్యోతి)** శ్రీశ్రీశ్రీ మంగళంపల్లి మహమ్మాయిదేవి కళ్యాణ రథోత్సవాన్ని పురస్కరించుకొని నేటి నుండి ఫిబ్రవరి 3వ తేదీ వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని దిల్సుఖ్నగర్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కీర్తి గారి అనంత చారి తెలిపారు. ఈ క్రమంలో ఫిబ్రవరి ఒకటవ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12:30 కు దిల్సుక్నగర్ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ-శ్రీశ్రీ మంగళంపల్లి మహమ్మాయిదేవి ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలంటూ వారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ రాములు గౌడ్ కు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా దిల్సుక్నగర్ స్వర్ణకార సంఘం సభ్యుల సహాయ సహకారాలతో ప్రతి సంవత్సరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో 17వ సంవత్సరం తాము తలపెట్టిన అన్న వితరణ కార్యక్రమానికి సుమారు 2000 మంది భక్తులు హాజరవుతారని, కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాలను చదును చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆలయ కమిటీ చైర్మన్ కు ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ స్వర్ణకార సంఘం అధ్యక్షులు కీర్తి గారి అనంత చారి, గౌరవ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి శ్రీ రామదా సు గోవర్ధన చారి, కోశాధికారి తటుకునూరి రవి, శ్రీశ్రీశ్రీ మంగళంపల్లి మహమ్మాయి కార్యనిర్వాహక కమిటీ చైర్మన్ దాసోజు భాస్కర్ చారి, వైస్ చైర్మన్ శ్రీ రామదాసు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి శ్రీశ్రీశ్రీ మంగళంపల్లి మహమ్మాయిదేవి, శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు, శ్రీశ్రీశ్రీ పగడాల సంతోషిమాత అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు విజ్ఞప్తి చేశారు.

# కంటోన్మెంట్ విలీనంపై కాంగ్రెస్ దీక్షపై తీవ్ర విమర్శలు

### బీఆర్ఎస్ ఆధ్వర్యంలో లక్ష సంతకాల ఉద్యమానికి శ్రీకారం







**బోయిన్ పల్లి, జనవరి 28 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎనిమిది రోజుల పాటు నిర్వహించిన దీక్ష ద్వారా ప్రజలకు ఏం సాధించారో స్పష్టంగా చెప్పాలని మన్నెకృశాంక్ బుధవారం డిమాండ్ చేశారు. ఎనిమిది రోజుల దీక్షసమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఒక్క మంత్రి కూడా దీక్షకు హాజరు కాకపోవడం ఆ దీక్షపై ప్రజల్లో అనుమానాలకు తావిచ్చిందన్నారు. కంటోన్మెంట్ విలీన అంశంలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతో చర్చించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, కానీ ఆ బాధ్యత నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పించుకుంటోందని విమర్శించారు. మల్కాజ్?గిరి ఎంపీ ఈటల రాజేంద్ర కంటోన్మెంట్ విలీనంపై మిశ్రమ స్పందన ఉందని, చాలామంది ప్రజలు వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారని గుర్తు చేశారు. కంటోన్మెంట్?ను విలీనం చేయాలనే లక్ష్యంతో నేటి నుంచి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ నియోజకవర్గం అంతటా లక్ష సంతకాల సేకరణ కార్యక్రమం చేపడతామని తెలిపారు. సేకరించిన సంతకాలను బీజేపీ, కాంగ్రెస్ జాతీయ నాయకులకు అందజేస్తామని వెల్లడించారు. లష్కర్ సమస్యల సాధన కోసం శాంతిర్యాలికి అనుమతి ఇవ్వనప్పుడు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేకు దీక్ష నిర్వహించేందుకు ఎలా అనుమతులు ఇచ్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ విలీనానికి నిరసన వ్యక్తం చేస్తే తమపై ఎఫ్ఐఆర్?లు నమోదు చేసి కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఈ ఉద్యమాన్ని ఎలాంటి రాజకీయ రంగులు లేకుండా, పూర్తిగా ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్ష సంతకాల సేకరణలో తొలి సంతకం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో తీసుకుంటామని వెల్లడించారు.

# మంచి మనిషికి ఘన నివాళి



**కుత్బుల్లాపూర్ జనవరి 28 (ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ ఎల్లమ్మ బండ కూతురు వెంకటయ్య దశదినకర్మ లో భాగంగా బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు ఘనంగానే నిర్వహించారు ఈ కార్యక్రమంలో కూతురు బాబురావు . శ్రీనివాస్ శేఖర్ కుటుంబంలో పెద్దలైన కూతురు బాబురావు వారి సోదరులు బంధుమిత్రుల సహకారం సమక్షంలో ఘనంగా ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు నాయకం కనకయ్య మాట్లాడుతూ కూతురు వెంకటయ్య చేసిన మంచి పనులు మరువలేనియి కుల మతానికి అతీతంగా ఎవరికి ఆపద వచ్చినా తాను ముందుండి కార్యక్రమము జరిపించేవాడు తను చేసిన సేవలని ఏ ఒక్కరూ మర్చిపోరని అందరికీ ఆదర్శంగా నిలిచి అందరికీ మంచి మార్గాన్ని చూపి ఈరోజు మన మధ్యల లేకున్నా తను చేసిన మంచి పనిలో చిరుస్థాయిగా నిలిచిపోతారు అని అన్నారు జర్నలిస్టు వాసాల బాలరాజు మాట్లాడుతూ మా మున్నూరు కాపు కుల పెద్దగా కుల సోదరులకు ఏ ఇంట ఆపద కలిగిన తాను ముందుండి అందరికీ మార్గదర్శిగా నిలిచాడు మంచిని నేర్పిస్తూ ఉన్న ఆ మంచి మనిషి మన మధ్యలో లేకపోవడం బాధాకరం కానీ తను అందరికీ మంచిని పంచిపెట్టిన ఆ మహానుభావుడు మనలో చిరుస్థాయిగా నిలుస్తాడని ఆయన ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి కలగాలని మన అందరి తరపున కోరుకుంటున్నానని అన్నారు పంతం శేఖర్ కూతురు సత్తి .కూతురు సురేష్. నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్

**- 24వార్డుల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం**

**-కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి తోటకూర అజేయ్ యాదవ్**



**శామీర్ పేట్, జనవరి 28,(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రచారానికి శ్రీకారం చుట్టింది. మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని 24 వార్డ్ లను గెలుచుకుంటామని బోడుప్పల్ మాజీ మేయర్, ఎంసిపల్లి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జ్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా బుధవారం ఎంసీ పల్లి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి తోటకూర అజయ్ యాదవ్, ఎంసీ పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ తో కలిసి కేశ్వాపూర్ నుంచి ఎంసీ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. 9వ వార్డ్ అభ్యర్థి పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి, 10వ వార్డు అభ్యర్థి మెరుపాటి గోవర్ధన్ రెడ్డి లను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత 10 ఏళ్ల కాలంలో బీఆర్ఎస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందో చెప్పాలని, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి గడిచిన రెండేళ్లగా ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని అన్నారు. మల్లారెడ్డి, పిచ్చి పిచ్చి మాటలు తప్ప, చేసింది ఏమీ లేదనీ, దమ్ముంటే చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, నాయకులు బండి బండి జగన్నాధం, వంగ లక్ష్మారెడ్డి, వీరేశం గుప్తా, వివిధ వార్డుల ఇంచార్జిలు ముప్పా రామారావు, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బల్లి శ్రీను, రమేష్ గుప్తా, కోటేష్ గౌడ్, ఆశవహులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నగర్ హై టెన్షన్ రోడ్డుపై మురికి నీటి దుర్గంధం..

- జీహెచ్ఎంసీ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం..
- తోపుడు బండ్ల వ్యాపారంతో ట్రాఫిక్ ఇబ్బందులు నెలకొంటున్న ప్రజలు.
- ట్రాఫిక్ పోలీసుల చేతివాటం అంటున్న స్థానికులు..





**కాప్రా, జనవరి 28 (ప్రజాజ్యోతి)** కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ హై టెన్షన్ రోడ్డుపై మురికి నీరు, మంజీరా నీళ్లు కలిసిపోవడంతో రోడ్డు మొత్తం అస్తవ్యస్తంగా మారింది. రోడ్డు అంతటా గుంతల్లో డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు రోజూ నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో మురుగు నీటితో నిండిపోవడంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఈ రోడ్డుపై డివైడర్ లేకపోవడం ప్రధాన సమస్య. వాహనాలు అడ్డదిడ్డంగా తిరుగుతూ తరచూ చిన్నా-పెద్ద ప్రమాదాలు జరుగుతున్న, ముఖ్యంగా ప్రతి బుధవారం మార్కెట్ రోజు కూరగాయలు వ్యాపారులు రోడ్డుపైనే దుకాణాలు ఏర్పాటు చేసి, తమ వాహనాలను యథేచ్ఛగా పార్క్ చేసి వెళ్లిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభిస్తోంది. ఈ సమయంలో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతుంది. ఇష్ట రాజ్యాంగ పార్కింగ్ వల్ల స్కూల్ కు వెళ్లే పిల్లలు, పాదచారులు, బస్సులు, ఆటోలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో టైర్లు పడటంతో పక్కన నడిచే వారిపై మురికి నీళ్లు పడడంపై పరిస్థితి మరింత దారుణంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్య ముఖ్యంగా ఈ హై టెన్షన్ లైన్ లోనే ఎక్కువగా ఉందని, దీన్ని వెంటనే అరికట్టాలని మున్సిపల్ అధికారులను పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకునే దాఖలాలు కరువు. ప్రతిరోజూ ఉదయం కొంతమంది నివాసితులు పైపులతో వాకిళ్లు కడుగుతూ విచ్చలవిడిగా నీళ్లు రోడ్లపైకి వదులుతున్నారని, దీని వల్ల పాదచారులు, స్కూల్ పిల్లలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హై టెన్షన్ లైన్ ఇరువైపులా ఉన్న షాపింగ్ మాల్ పరిసరాల్లో అనధికారంగా చాయ్ బండ్లు, గప్?చుప్ బండ్లకు స్థలాలు అద్దెకిచ్చి బండ్లు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్రమైన ఆటంకం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారుల కారణంగా రోడ్డు మరింత ఇరుకుగా మారి ప్రమాదాలకు దారితీస్తోందని స్థానికులు చెబుతున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు కేవలం తాత్కాలిక మరమ్మత్తులకే పరిమితమవుతున్నారని, శాశ్వత పరిష్కారం చూపడం లేదని కాలనీవాసులు మండిపడుతున్నారు.

**స్థానికుల ప్రధాన డిమాండ్లు:**

హై టెన్షన్ రోడ్డుపై వెంటనే డివైడర్ నిర్మించాలి. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. బుధవారం మార్కెట్ రోజున ట్రాఫిక్ నియంత్రించాలి, రోడ్లపై మురుగు నీటి సమస్యను పరిష్కరించాలి. అనధికార రోడ్డుకు ఇరువైపులా చాయ్, గప్‌చుప్ చిరు వ్యాపార బండ్లను తక్షణమే తొలగించాలి.

# తాడుబందు వీరాంజనేయస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.29 లక్షల పైచిలుకు

**బోయినపల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ లోని తాడు బంద్ వీరాంజనేయస్వామి దేవస్థానం హుండీ ఆదాయ లెక్కింపు బుధవారం పూర్తయింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఏ. నరేందర్, దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ అండాలు, బోయినపల్లి పోలీసుల పర్యవేక్షణ లో హుండీలను లెక్కించారు. ఈ సందర్భంగా హుండీ ఆదాయం నోట్ల రూపంలో రూ. 27, 18,928, నాణేల రూపంలో రూ. 2,22,900గా నమోదైంది. మొత్తం మీద హుండీ ఆదాయం రూ. 29,40,828గా వచ్చినట్లు ఆలయ ఈఓ నరేందర్ తెలిపారు. అంతేకాకుండా విదేశీ కరెన్సీ రూపంలో 3 అమెరికన్ డాలర్లు, 10 సింగపూర్ డాలర్లు భక్తులు విరాళంగా సమర్పించినట్లు వెల్లడించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు, దాతలు పాల్గొన్నారు.



# ప్రారంభమైన మొదటి రోజు నామినేషన్ల పర్వం

## - ఎంసీ పల్లిలో తొమ్మిది నామినేషన్లు, అలియాబాద్ మున్సిపాలిటీలో 16 నామినేషన్లు దాఖలు

**శామీర్ పేట్, జనవరి 28,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీలో మొదటి రోజు మున్సిపల్ ఎన్నికల కోసం బుధవారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. మంగళవారం సాయంత్రం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వెలువడడడంతో, పోలీస్ బందో బస్తు మధ్య బుధవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. అయితే మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో తొమ్మిది నామినేషన్లు అయ్యాయని ఎంసీ పల్లి మున్సిపల్ ఎన్నికల అసిస్టెంట్ అధికారి పవన్ కువార్, రెవెన్యూ అధికారి హర్షద్ లు పేర్కొన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ తరపున తొమ్మిదవ వార్డు అభ్యర్థిగా శ్రీమతి పెద్దిరెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి అలాగే పదవ వార్డు అభ్యర్దిగా మెరుపటి గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నుంచి బుట్టముగారి మాధవరెడ్డి నారాయణపూర్ లోని రెండవ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా బుద్ది నవ్య ఆంజనేయులు, కాంగ్రెస్ అభ్యర్థులుగా రత్నాల శ్రావణి మహేష్, వంగ రమారెడ్డి, బిజెపి అభ్యర్థిగా వంగ ప్రియాంకా శ్రీకాంత్ రెడ్డి, నాలుగవ వార్డు నుంచి బిఆర్ఎస్ పార్టీ నుంచి జాము రవి,



కాంగ్రెస్ పార్టీ నుంచి జెర్రిపోతుల నర్సింలు నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు.

**అలియాబాద్ మున్సిపాలిటీలో...**

అలియాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు 16నామినేషన్లు వేశారని కాంగ్రెస్ పార్టీ నుంచి ఏడు, బిజెపి నుంచి రెండు, బిఆర్ఎస్ పార్టీ నుంచి ఐదు, జనసేన రెండు నామినేషన్లు దాఖలయ్యాయని అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ తెలిపారు.

# ఉన్నతి శిక్ష మరియు చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## - మానవసేవే మాధవసేవ
## - ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయం
## - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి జనవరి27 (ప్రజాజ్యోతి):** మానవసేవే మాధవసేవ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రం లోని దేవకీ గార్డెన్లో బుధవారం ఉన్నతిడ శిక్ష మరియు చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధారం లేని వారికి ఆదరిస్తూ కుట్టుమిషన్లు,తోపుడు బండ్లు, ట్రై సైకిళ్లు పంపిణీ కార్యక్రమానికి ఉన్నతిడశిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి,చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్,యూఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర శ్రీనివాస్ రెడ్డిలు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ...మానవసేవే మాధవ సేవ అని దేశంగానీ దేశం నుంచి మన ప్రాంతానికి వచ్చి సహాయం చేస్తున్నవారిని అభినందించావలసిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఫౌండేషన్లు చేస్తున్న సేవల పట్ల ఆయన అభినందించారు. ఉన్నతిడశిక్ష మరియు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వేల కుట్టు మిషన్లు, 2వేలకు పైగా కంప్యూటర్లు ఇచ్చి తమ ఊదారతను చాటుకుంటున్నారని అలాంటి వ్యక్తులను మనందరం గొప్పగా అభినందించాలని ఎమ్మెల్యే తెలిపారు. వారి సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందించాలని ఎమ్మెల్యే కోరారు. అమ్మ పెట్టదు అడుక్కోనివ్వదు అనే విధంగా వ్యవస్థ నాశనం అవుతుందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకై పాఠశాలలో పెయింటింగ్ చేయించి టాయిలెట్లు నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ఉన్నతి మరియు శిక్షతోపాటు చేసిన ఫౌండేషన్ సేవలు మరింత ముందుకు వెళ్లాలని వారు ఆకాంక్షించారు. స్వచ్ఛంద సేవలను అందించే వారికి బరోస ఇవ్వలే తప్పా హేళన చేయవద్దని పేర్కొన్నాడు. స్థానిక సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ కు సమాచారం ఇవ్వలేదని పాలకవర్గంతో వారు ఎమ్మెల్యే ముందు నిరసన వ్యక్తం చేసారు. దీంతో ఎమ్మెల్యే,పౌండేషన్ చైర్మన్లు అగ్రహం వ్యక్తం చేసారు. ఉన్నతిడశిక్ష మరియు చేతన పౌండేషన్ తమ స్వంత వ్యయంతో సేవలు అందించడం పట్ల నిరసన అనేది అజ్ఞానికమని వారు మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో చదువుకున్న వారిని మాత్రమే ప్రజలు ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోవాలని వారు ప్రజలను కోరారు. గౌరవం లేని కార్యక్రమానికి వచ్చి విలువలు కోల్పోవద్దని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి వ్యాప్తంగా పౌండేషన్ల పేరుతో ఎందరో సేవలు చేస్తున్నారని అలాంటి వారు సమాచారం ఇవ్వలేదని ఎక్కడ కూడా నేను వెళ్ళి అడగలేదని ఎమ్మెల్యే తెలిపారు.

ఉన్నతిడశిక్ష మరియు చేతన పౌండేషన్ సేవలు ప్రజల పట్ల గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారని ఇలాంటి వ్యక్తులను ప్రత్యేకంగా అభినందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమాజానికి హాని చేకూర్చే పని చేస్తే ఎవ్వరినీ సహించేది లేదని వారు మండిపడ్డారు. సమాజంలో ఉన్న చీడపురుగులను ఎరిపడేయాల్సిన అవసరం పోలీసులపై ఉందని వారిని ఆదేశించారు. ఉన్నతిడశిక్ష ఫౌండేషన్ మరియు చేతన ఫౌండేషన్ వారిని రాష్ట్రవ్యాప్తంగా సేవలు కొనసాగించాలని ఎమ్మెల్యే కోరారు . అనంతరం చేతన ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్,యూఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ ఎర్ర శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ.. విద్యా,వైద్యం,వ్యవసాయం అనే సంకల్పంతో పేదలకు తమ పౌండేషన్ ద్వారా సేవలు అందిస్తున్నామని వారు పేర్కొన్నారు. స్వయం ఉపాధి లేని వారికి బరోస కల్పిస్తూ మండలంలోని పేదలకు 40 కుట్టు మిషన్లు, 12తోపుడు బండ్లు,ఒక ట్రై సైకిల్ పంపిణీ చేసామన్నారు. అందరూ సహకరిస్తే మా సేవలను మరింత ఉధృతం చేస్తామని వారు కొనియాడారు. పౌండేషన్ చేస్తున్న సేవల పట్ల ఎవ్వరూ డిస్టర్బ్ చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని మండిపడ్డారు. రానున్న రోజుల్లో మరింత ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రజలకు వారు బరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతమే లక్ష్యంగా పాఠశాల మరియు కళాశాలలో పెయింటింగ్,స్పోర్ట్స్ మెటీరియల్, సైన్స్ ల్యాబ్ మెటీరియల్,వాటర్ ఫిల్టర్స్ టాయిలెట్స్ కట్టిస్తూ ముందుకు సాగుతున్నామని వారన్నారు. నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఉద్దేశంతో చేతన ఫౌండేషన్ వారితో కలిసి కుట్టుమిషన్లు తోపుడు బండ్లు వికలాంగులు ట్రై సైకిలు పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. అనంతరం పౌండేషన్ల చైర్మన్లను,పౌండేషన్ సభ్యులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో? ఉన్నతిడశిక్ష ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర సుధాకర్ రెడ్డి, చేతన ఫౌండేషన్ చైర్మన్ రవి కుమార్,యూఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఎర్ర శ్రీనివాస్ రెడ్డి,ఫౌండేషన్ కార్యదర్శి బండి రఘు ుపతి,సితారామయ్య,సురేష్,యార్లగడ్డ వెంకటరమణ,నాయకులు పిసిసి సభ్యుల అయి ల్ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు దోమ మోహన్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా,అజీమ్,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘు రాములు,తలకొండపల్లి తహసీల్దారు రమేష్,ఎంపీడీవో శ్రీకాంత్,ఎంఈఓ చాంప్ల నాయక్,మాజీ సర్పంచ్ భక్కి కుమార్,ఎమిరెడ్డి రంగారెడ్డి,శ్రీనివాస్,డేవిడ్,ప్రదీప్ రెడ్డి,అజీజ్,ఆరీఫ్,సురేష్, శ్రీరామ్,రమేష్,మల్లేష్ ,నరసింహా,యాదగిరి,మూడవత్ శివ తదితరులున్నారు.




# చేవెళ్ల మున్సిపాలిటీలో తొలి రోజు 10 నామినేషన్లు

## - కాంగ్రెస్ నుంచి 8 బిజెపి 1 సిపిఐ 1

**చేవెళ్ల జనవరి 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల స్వీకరణ తొలి రోజున వివిధ వార్డుల్లో మొత్తం 10 నామినేషన్లు నమోదు అయ్యాయి. వార్డుల వారీగా చూస్తే 4 వ వార్డులో 1, 5 వ వార్డులో 2,10 వ వార్డులో 1, 11 వ వార్డులో 1, 12వ వార్డులో 1,13వ వార్డులో 1,16వ వార్డులో 1,17వ వార్డులో 1,18 వ వార్డులో 1 నామినేషన్ నమోదు అయినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తెలిపారు.



# రోటరీ క్లబ్ సహకారంతో భూ పోరాట కేంద్రంలో వెలుగులు



**శేరిలింగంపల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి):** రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ మావెరిక్స్ వారి సహకారంతో అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని కుంట్లూరు రావి నారాయణ రెడ్డి ఫెజ్ 3 భూ పోరాట కేంద్రంలో వెలుగులు విరజిమ్ముతున్నావి. హైదరాబాద్ కి కూతవేటు దూరంలో గత నాలుగేళ్లుగా దాదాపు 8 వేల కుటుంబాలు చిమ్మ చీకట్లో జీవనం సాగిస్తున్నారు. అనేక మంది పిల్లలు ఆ చీకట్లోనే తమ చదువులను సైతం కొనసాగిస్తున్నారు. విషయం తెలుసుకొని రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ మేవరిక్స్ వారు దాతల సహకారంతో భూ పోరాట కేంద్రంలో ఏర్పాటు చేయటానికి 152 సోలార్ లైట్లని అందించారు. భూ పోరాట కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ లైట్లని, భూ పోరాట కేంద్రాన్ని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. రాంప్రసాద్, కార్పొరేట్ సామాజిక బాధ్యత విరాళ దాత రవి ప్రసాద్ , మేనేజింగ్ డైరెక్టర్ ఆటోమోటివ్ రోబోటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మావెరిక్స్ సంస్థ అధ్యక్షులు సురేష్ బాబు,కార్యదర్శి మాధవి,మాజీ అధ్యక్షులు వనశ్రీ,సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ అజయ్ కుమార్ రష్మీ, హోషంగ్ పటేల్ టెక్ సెంటర్ సభ్యులు డా. పి. సుబ్బారావు,డా. శ్రీనివాస్ రావు బృందం బుధవారం నాడు పరిశీలించారు. కొన్ని వేల మంది నిరుపేద ప్రజలు కనీస సదుపాయాలు లేకుండా ఇన్నేళ్లుగా కారు చీకట్లో జీవనం గడపటం, అనేక మంది పాఠశాల విద్య నుండి మొదలు ఉన్నత స్థాయి విద్యను అభ్యసించే వాళ్ళు ఈ గుడిసెల్లో నివసించటం చూసి ఆశ్చర్యపోయారు. తమ సంస్థ నుండి అందించిన సోలార్ లైట్ల వెలుతురులో స్కూల్ పిల్లలు చదువుకోవటం, ఆడుకోవటం చూసి వాళ్ళు సంతోష పడ్డారు. ఇలాంటి పేద ప్రజల కోసం భవిష్యత్తులో కూడా అనేక సహాయ సహకారాలు అందించటానికి తాము సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ కమిటీ అధ్యక్షులు అందోజు రవీంద్ర చారీ మరియు సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ... మానవతా దృక్పతంతో నీరుపేద ప్రజల పట్ల ప్రేమతో భూ పోరాట కేంద్రం గుడిసెల్లో వెలుగులు నింపిన రోటరీ క్లబ్ అఫ్ హైదరాబాద్ మావెరిక్స్ వారికి, విరాళ దాతలకు శాలువాలు కప్పి సన్మానించి పేద ప్రజలందరి తరుపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్,సహాయ కార్యదర్శి కేతరాజు నర్సిం హా,నాయకులు ప్రసాద్,అరుణ,నవనీత,సైదులు ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి జనవరి28 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని లింగరాపల్లి గ్రామం నుండి అప్పన్న చెరువు వరకు 1.8 కిలోమీటర్లు బీటి రోడ్డు కోసం ఎస్డిఎఫ్ నుండి 2003-04 సంవత్సరం క్రింద ఒక కోటి రూపాయలు మంజూరు కాగా అదనంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక నిధుల నుండి 50 లక్షల రూపాయలు బుధవారం మంజూరు చేయడం జరిగింది. ఈ విషయంలో బుధవారం బీటి రోడ్డుకు శంకుస్థాపన ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,పడకల్ సర్పంచ్ డోకూరి సునితా ప్రభాకర్ రెడ్డి,లింగారావుపల్లి ఉప సర్పంచ్ బూత్కూరు వెంకట రెడ్డి,సింగల్ విండో మాజీ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ పి. శ్యాంసుందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్లు శ్రీనివాస్ గౌడ్,కాడమోని శ్రీశైలం,ఎల్లమ్మ తిరుపతయ్య లింగరాపల్లి,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,గ్రామ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,కృష్ణారెడ్డి,పి. జగన్మోహన్ రెడ్డి,ఎలమందరెడ్డి చిట్టీల యాదయ్య,ప్రమోద్ కుమార్,శివలింగం,బొచ్చుపల్లి శేఖర్,బండగల జంగయ్య,వి జంగయ్య,బొచ్చుపల్లి రాములు,ఎల్. జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు గ్రామానికి సేవ చేసే అవకాశం కలిపించండి

**- 22వ కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి గరుగు రాజు ముదిరాజ్**

**- మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**



**మొయినాబాద్ : జనవరి 28( ప్రజా జ్యోతి)** ఫిబ్రవరి 11 జరిగే మున్సిపాలిటీఎన్నికల్లో గ్రామానికి సేవ చేసే అవకాశం ఒకసారి ఇచ్చి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని చిలుకూరు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థి గరుగు రాజు ముదిరాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు, గ్రామంలో ఓటు వేసి గెలిపించాలని చిలుకూరు 22వ వార్డు అభివృద్ధి చేస్తా ఈ సం దర్భంగా గరుగు రాజు ముదిరాజ్ మాట్లాడుతూ... చిలుకూరు 22వ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు, గ్రామ సేవకుడిగా ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి గ్రామ ప్రజలు ఆశీం-ర్వదించిచాలని చిలుకూరు 22వ వార్డు ప్రజలను గరుగు రాజు ముదిరాజ్ కోరారు,

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా శస్త్రచికిత్సకు ఆర్థిక సహాయం

**- చెక్కును అందజేస్తున్న మాజీ మార్కెట్ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్**



**బోయిన్‌పల్లి, జనవరి 28 (ప్రజాజ్యోతి):** బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన టి. రమేశ్వరి కి శస్త్రచికిత్స చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఆర్థిక సహాయాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహకారం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి. ఎన్. శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొని లబ్ధిదారునికి ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్లు పూర్తి చేసుకోవాలి

**- చుక్కాపూర్ సర్పంచ్ మ్యాకం వీరేశలింగం**



**తలకొండపల్లి జనవరి28 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంచుక్కాపూర్** గ్రామ పంచాయతీ పరిధిలోని ఎడవల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా గ్రామానికి చెందిన గుద్దేటి అనితకి మంజూరైన ఇంటికి బుధవారం స్లాబ్ నిర్మాణాన్నీ గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం కొబ్బరి కాయ కొట్టి ప్రారంబించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాకం వీరేశలింగంమాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్,వార్డు సభ్యులు దుగ్గాపురం శివుడు, గుద్దేటి విష్ణు,లావణ్యచంద్రకు మార్మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య,కాంగ్రెస్ నాయకులు ఏమిరెడ్డి రంగారెడ్డి,గుద్దేటి శ్రీను,గుద్దేటి కల్యాణ్,టి. శ్రీను,కుమ్మరి రఘు,కడారి పర్వతాలు,రాములు,టి. మల్లేష్,రామకృష్ణ,ఎల్లయ్య,కనకయ్యులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపల్ లో బిజెపి జెండా ఎగురవేయాలి

**- చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి**

**- 12వ వార్డులో బిజెపిలో చేరిన యువకులు**





**చేవెళ్ల జనవరి 28(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ లో బిజెపి జెండా ఎగుర వేయాలని చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గారి విజయలక్ష్మి రమణారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని 12 వ వార్డులో వివిధ పార్టీకి చెందిన యువకులు బిజెపి పార్టీలో చేరారు. 12 వ వార్డు బిజెపి అభ్యర్థి అత్తెలి మనీషా తరపున మాజీ ఎంపీపీ మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ బిజెపి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చేవెళ్ల మున్సిపల్ లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. బిజెపి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధి చెందాలంటే చేవెళ్లలో బిజెపి గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శర్వలింగం, శేఖర్ రెడ్డి, అశోక్, జయసింహారెడ్డి, ప్రశాంత్, బిజెపి నాయకులు

# మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది

**- వచ్చే రెండు రోజుల్లో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కడం ఖాయం**

**- మొదటి రోజు 6 నామినేషన్లు దాఖలు**



**మొయినాబాద్, జనవరి 28(ప్రజా జ్యోతి )**మున్సిపల్ ఎన్నికల సందడి మొదలైంది. మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అధికారులు బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణను అధికారికంగా ప్రారంభించారు. ఈ ప్రక్రియ కోసం మున్సిపల్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. స్థానిక రాజకీయ వర్గాల్లో ఈ ఎన్నికలు అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తుండటంతో, తొలిరోజే అభ్యర్థుల హడావిడి స్వల్పంగా కనిపించింది. మున్సిపాలిటీలోని మొత్తం 26 వార్డులకు గాను అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడానికి అ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేదా ఇబ్బందులు కలగకుండా ప్రతి కేంద్రం వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించారు. తొలిరోజైన బుధవారం 6 నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు కావడంతో నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద రద్దీ అంతగా కనిపించలేదు. చాలా మంది అభ్యర్థులు తమ పత్రాలను సరిచూసుకోవడంలోనూ, మంచి ముహూర్తాల కోసం వేచి చూడటంలోనూ నిమగ్నమయ్యారు. రాజకీయ సమీకరణాలను బట్టి ఏ వార్డు నుంచి ఎవరు పోటీ చేయాలనే దానిపై ప్రధాన పార్టీలు ఇంకా తుది కసరత్తులు చేస్తున్నాయి. దీనివల్ల తొలిరోజు ప్రక్రియ కొంత మందకొడిగానే సాగిందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇక మిగిలిన రెండు రోజుల గడువులో నామినేషన్ల పర్వం మరింత ఊపందుకోనుంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి భారీ ర్యాలీగా వచ్చి నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. చివరి నిమిషంలో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. వచ్చే రెండు రోజుల్లో మొయినాబాద్ లో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది.

# గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి

**---రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**ధైర్యంగా ఉండండి నేనున్నానంటూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ భరోసా**

**- బండ్లగూడ సాధన్ హాస్పిటల్ లో విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, జనవరి 28 (ప్రజా జ్యోతి)** గాయపడ్డ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డాక్టర్లను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ సియా స్కూలు బస్సు 40 మంది విద్యార్థులతో వెళుతున్న స్కూలు బస్సు అజిత్ నగర్ లోని మగవాని పార్కు సమీపంలో బోల్తా పడింది. దాదాపు 17 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు కావడంతో వెంటనే వారిని బండ్లగూడ జాగిర్ సమీపంలోని సాదన్ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హుటాహుటిన హాస్పిటల్ చేరుకొని గాయపడ్డ విద్యార్థులను పరామర్శించి వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లను అడిగి విద్యార్థులకు అందుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. హాస్పటల్ సిబ్బందిని ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన వైద్యం విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. ఇక్కడ పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అందరూ హాస్పిటల్ దగ్గర ఉండి పిల్లలు కోలుకొని ఇంటికి పంపించే వరకు బాధ్యత తీసుకుంటామని చెప్పడంతో ఎమ్మెల్యే హాస్పటల్ సిబ్బందిని అధికారులని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్,నాయకులు రాందాస్ ముదిరాజ్, పూలపల్లి రాజేందర్ రెడ్డి, గోకరి సురేష్ గౌడ్, సాగర్ గౌడ్, అస్లాంబిన్ అబ్దుల్లా, మలాకీరత్నం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం.

**మోమిన్ పేట్ జనవరి 28 ప్రజాజ్యోతి )** మండల కేంద్రంలో ఏజెర్ ఫంక్షన్ హాల్లో 88,89 జడ్.పి. హెచ్.ఎస్ మోమిన్ పేట,పాఠశాల లో చదివిన88,89 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి వేదిక పైకి తీసుకువచ్చి ఆసీనులను చేశారు. పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేసి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 37 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం నిజంగా పూర్వ విద్యార్థుల గొప్పతనం, చైతన్యం చూస్తుంటే, మా సంతోషానికి అవధులు లేవన్నారు. మోమిన్ పేట పాఠశాల లో 89వ, బ్యాచ్, పూర్వ విద్యార్థుల తో అవినాభావ సంబంధం ఉందన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు మమ్మల్ని మర్చిపోకుండా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించి గురు భక్తిని చాటుకున్న పూర్వ విద్యార్థులకు మా జీవిత పర్యంతం మా ఆశీస్సులు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు సతీష్ చంద్ర, ఉపాధ్యాయులు, ఎస్ నారాయణ రెడ్డి, వీరేశం, జగన్నాథరావు, వీరన్న, రామాంజ నేయులు, సత్యనారాయణ, వెంకట్రాంరెడ్డి, బాలకృష్ణారెడ్డి, సమద్, మోమినిపేట స్థానిక సర్పంచ్ సంధ్య సుభాష్ గౌడ్, ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి, పాఠశాల పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ,



# జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 28(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి పి. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మహావీర్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన స్కూల్ బస్సు డ్రైవర్లకు ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి పి. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యం మనకు సహకరిస్తే ఏ పనినైనా సమర్థంగా చేయగలం. అందువల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ముఖ్యంగా స్కూల్ బస్సు డ్రైవర్లు విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చే బాధ్యతతో పాటు రోడ్డు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి" అని సూచించారు. ఆర్టీఏ సభ్యుడు ఎర్రవల్లి జాఫర్ మాట్లాడుతూ, "రోడ్డు భద్రత మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించి ప్రమాదాలను నివారించి భవిష్యత్తును బంగారమయం చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు. మహావీర్ హాస్పిటల్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ గురురాజ్ వాలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో వైద్య బృందం స్కూల్ బస్సు డ్రైవర్లకు సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యుడు ఎర్రవల్లి జాఫర్, ఏఎంవీఐ వరుణ్ కుమార్, సుమారు 150 మంది స్కూల్ బస్సు డ్రైవర్లు, వివిధ వాహనాల చోదకులు, ఆర్టీఏ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తాండూరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం - 10వ వార్డు కౌన్సిలర్ గా నామినేషన్ సమర్పించిన పట్లోళ్ళ నర్సింలు



**తాండూరు జనవరి 28 ప్రజా జ్యోతి:-** తాండూరు పురపాలక సంఘంపై బిఆర్ ఎస్ జెండా ఎగరేస్తామని బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి శ్రీశైల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పట్లోళ్ళ నర్సింలు పార్టీ సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి సమక్షంలో నామినేషన్ పత్రాన్ని సమర్పించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 15, రోజుల్లో మున్సిపల్ పీఠం బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని చెప్పారు. ఈ నెల 11 న జరుగనున్న ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని చెప్పారు. తాండూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న 36 వార్డుల్లో కూడ బిఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాండూరు మాజీ శాసనసభ్యుడు పైలెట్ రోహిత్ రెడ్డి ఆశీస్సులతో టిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని చెప్పారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదనీ విమర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పట్లోళ్ళ దీపా నర్సింలు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జవాబు దారితనంతో పనిచేయాలి





## - వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**ధారూర్ జనవరి 28(ప్రజా జ్యోతి)**చదువు అనేది ఆయుధం లాంటిదని గుర్తించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశానికి కలెక్టర్ ఆకస్మికంగా వెళ్లి సందర్శించారు. కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాలల్లో విద్యా బోధనపై ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... విద్య ద్వారా మాత్రమే సామాజిక మార్పు వస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జవాబు దారితనంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహనీయుల స్ఫూర్తిని విద్యార్థుల్లో కల్పించి విద్య యొక్క ఆవశ్యకత తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాష పైన పట్టు సాధించేందుకు సరళంగా అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల్లో భయాన్ని తొలగించి గట్టి నమ్మకాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చదవడం రాయడమే కాకుండా ఇంగ్లీష్ పదాలను అర్థం చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో కుటుంబ పెద్దగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులందరినీ సమన్వయంతో నడిపిస్తూ ముందుకు సాగాలని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యంకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా సౌకర్యవంతంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు ఇంకా మిగిలిపోయిన మరమ్మత్తు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుందామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు వేయించే



పెయింటింగ్ దీర్ఘకాలం ఉండే విధంగానాణ్యవంతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి. మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.